క్లుప్తంగా

మేదరిపేటలో 'మన సారె.. మన సారా'



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

దండేపల్లి: మండలంలోని మేదరిపేట శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో 'మన సారె.. మన సారా' మన అమ్మకు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ఓడి బియ్యం పోసే కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీశైవ క్షేత్ర వనిత శక్తి మేదరిపేట సభ్యులు పాల్గొన్నారు.

పీఎస్సార్ మంత్రి కావాలని పూజలు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన కొక్కిరాల ప్రేంసాగర్‌రావు కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో మంత్రి కావాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ నాయకులు బుధవారం అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 11కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

వినోద్‌ను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నెన్నెల: కాంగ్రెస్ పార్టీ నుంచి బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గడ్డం వినోద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు అవిశ్రాంతంగా పని చేసిన తోటి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని డీసీసీ సభ్యుడు గట్టు బానేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే వినోద్ నెరవేర్చి గ్రామాలను ప్రగతిపథంలో నడిపించి ఆదర్శ నియోజకవర్గంగా బెల్లంపల్లిని తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు మొహిద్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు శంకరయ్య, గట్టు శివలింగయ్య, గంగిరెడ్డితిరుపతిరెడ్డి, తమ్మినవేణి రాజేష్, గోమాస లింగయ్య, దుర్గం చంద్రయ్యలు పాల్గొన్నారు.

'ధాన్యం తూకంలో తరుగుదోపిడీ ఉండదు'



దండేపల్లి: పాల్గొన్న పార్టీ నాయకులు

దండేపల్లి: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే రైతులకు ఇక నుంచి తరుగుదోపిడీ కష్టాలు ఉండవని, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా రైతులకు తెలియజేశారు. రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీష్ బుధవారం దండేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే, సంచి బరువుకు సంచి తప్పా తరుగుపేరిట అదనంగా కిలో, రెండు కిలోలు తూకం వేయడం ఉండదన్నారు. ఈ మేరకు ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఫోన్లో జిల్లా అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రేంసాగర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రేంసాగర్‌రావుకు కేబినెట్‌లో మంత్రి పదవి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అండగా ఉంటుంది

దండేపల్లి: మండల ప్రజలకు బీజేపీ ఎల్లవేళల అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆదరించి పార్టీ అభ్యర్థి రఘునాథ్‌కు ఓట్లేసి, రెండో స్థానంలో నిలిపినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

భీమారంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న నాయకులు





శ్రీరాంపూర్: నివాళులర్పిస్తున్న జీఎం సంజీవరెడ్డి



రామకృష్ణాపూర్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...



లక్సెట్టిపేట: కోర్టు ఆవరణలో నివాళులర్పిస్తున్న జడ్జి అసదుల్లా షరీఫ్



దండేపల్లి: నినాదాలు చేస్తున్న అంబేద్కర్ సంఘ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దండేపల్లిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బెల్లంపల్లిలో తాజ్‌బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నాతరి స్వామి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో లక్సెట్టిపేటలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, న్యాయవాదులు పాల్గొనగా, జన్నారంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీరాంపూర్‌లో జీఎం సంజీవరెడ్డి, ఏరియా ఎస్‌ఓటూ జీఎం రఘుకుమార్, డెప్యూటీ జనరల్ మేనేజర్లు, నస్పూర్‌లో మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోషిక మనోజ్, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, చెన్నూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్ గిల్డా, బీజేపీ నాయకులు దుర్గం అశోక్, మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, కౌన్సిలర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి: శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు



జన్నారం: నివాళులర్పిస్తున్న నాయకులు



మందమర్రిలో...



దొనబండలో నినాదాలు చేస్తున్న నాయకులు



కోటపల్లి: నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



నస్పూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నూర్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చెన్నూర్‌రూరల్: పొక్కూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు



తాండూర్: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



నెన్నెల: మాట్లాడుతున్న నేతకాని సంఘం నాయకులు

స్పందన నామమాత్రమే



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాండూర్: తాండూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు స్పందన అంతంత మాత్రమే వచ్చింది. విద్యుత్ అధికారులకు పలువురు తమ సమస్యలను విన్నవించుకున్నారు. తాండూర్ నుంచి తిర్యాణికి వెళ్లే విద్యుత్ లైన్ అనుసంధానాన్ని వేరు చేయడం ద్వారా తాండూర్ మండలంలో తలెత్తే విద్యుత్ కోతలను నివారించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీంతో పాటు అధిక విద్యుత్ బిల్లులు, తంగళ్లపల్లిలో ఇనుప పోల్స్‌లను మార్చడం కోసం మరో రెండు ఫిర్యాదులు మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు. బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట మండలాల విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన సమస్యలు ఉంటే ఈ వేదికలో ఫిర్యాదులు ఇవ్వాలని అధికారులు పేర్కొన్నప్పటికీ ప్రజల నుంచి స్పందన కరువైంది. విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి అధికారులు ముందస్తుగా అనుకున్న మేర ప్రచారం చేయలేదని విమర్శలు ఉన్నాయి. కార్యక్రమంలో బెల్లంపల్లి డీ.ఈ రాజన్న, ఏ.డీ శ్రీనివాస్, తాండూర్ ఏ.ఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

'హామీలు నెరవేరుస్తుంది'



మాట్లాడుతున్న సూరిబాబు

బెల్లంపల్లి: రాష్ట్రంలో పదేళ్లుగా సాగిన దొరపాలన పీడ విరగడై ప్రజాపాలన ఏర్పడబోతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని, ప్రజల సమస్యలను గాలికొదిలి కేసీఆర్ తన సౌఖ్యమే చూసుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టారని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేపడతారని, ఆయన సీఎం కాగానే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి జనరంజక పాలన అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పొట్ల సురేష్, కన్నయ్య సింగ్, గోమాస ప్రశాంత్, నాయకులు మల్లారపు చిన్నరాజం, మంతెన మల్లేష్, రాజేశం, అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

యూడైస్‌లో వివరాలు పొందుపర్చాలి



తాండూర్: మాట్లాడుతున్న ఎంఈవో ప్రభాకర్



దండేపల్లి: యూడైస్‌పై శిక్షణ ఇస్తున్న ఎంఐఎస్



చెన్నూర్‌లో ఉపాధ్యాయులకు అవగాహన

దండేపల్లి: యూడైస్‌లో పాఠశాల పూర్తి వివరాలను నమోదు చేయాలని దండేపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం శంకర్‌గౌడ్ సూచించారు. దండేపల్లి ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూడైస్ నమోదుపై బుధవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ నిర్వాహకుడు ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నగేష్ యూడైస్ నమోదుపై అవగాహన కల్పించారు. పాఠశాల మౌళిక వసతులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం తదితర వివరాలను తప్పక నమోదు చేయాలన్నారు. రెబ్బనపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, సీసీవో మల్లేష్, సీఆర్పీలు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి'

తాండూర్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని తాండూర్ ఎంఈవో ప్రభాకర్ సూచించారు. మండలంలోని తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి యూడైస్ ప్లస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మల్లేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జయప్రకాష్, ప్రేమలత, రిసోర్స్ పర్సన్ వేణుగోపాలరావు, సీసీవో ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలి

చెన్నూర్: మండలంలోని ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో విద్యార్థుల వివరాలు, సౌకర్యాలపై పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూడైస్ ప్లస్‌పై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఏఎస్‌సీ రాజ్‌కుమార్, ఏపీవో రాములు, బెల్లంకొండ రాకేశ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా మండల పడిపూజ



శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కే 6 కొత్త రోడ్ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మహా మండల పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో కెరళాకు చెందిన సంజీవనం బూద్రి గురుస్వామి చేతుల మీదుగా ఈ పడి పూజ మహోత్సవం జరిగింది. 18 మెట్లకు కళశాలను ఏర్పాటు చేసి మెట్లపూజ, మణికంతునికి మహాభిషేకం చేశారు. అయ్యప్ప భజనలతో పురవీధులు మార్మోగాయి. అనంతరం మాల ధరించిన స్వాములు అగ్నిగుండాల ప్రవేశం కార్యక్రమం ఒళ్లు జలధరింపజేసింది. స్వాములకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వెలమరెడ్డి శివారెడ్డి, గురు స్వాములు కొండ శ్రీను, బందారు రాజేశం, కాగితపు కుమారస్వామి, మూల దేవేందర్, చెక్కిలం మణికంత, క్యాతం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుబ్బరాంపల్లిలో బుధవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏవో కవిత రైతులకు అవగాహన కల్పించారు. వరి, పత్తి పంటలలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలపై తెలియజేశారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి సాయిని రమేష్, ఏఈవో రాజశేఖర్, నాయకులు రాజేష్, మాదాసు కిష్టయ్య, తుపాకుల సంతోష్, రైతులు పాల్గొన్నారు.

జలాల్ కాటన్ మిల్లులో పత్తి కొనుగోళ్లు ప్రారంభం



పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జలాల్ కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ బుర్ర రాకేష్‌గౌడ్ ప్రారంభించారు. రైతులు తాము పండించిన పత్తిని కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, ఎంపీటీసీలు నగావత్ శ్రీను, బొమ్మ పద్మ, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మందమర్రిరూరల్: మాట్లాడుతున్న సీఐ మహేందర్

మందమర్రిరూరల్: సైబర్ నేరాలపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి విద్యార్థినులకు సూచించారు. మండలంలోని అందుగుల గ్రామ పంచాయతీలో గల సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్మార్ట్ ఫోన్ల వాడకంపై అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దన్నారు. విద్యార్థి దశలో చదువుపై శ్రద్ధ వహించాలని, జీవితంలో ఉద్యోగం సాధించి స్థిరపడి అమ్మనాన్నలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ, ప్రిన్సిపల్ సుష్మా, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: సైబర్ నేరాలపై విద్యార్థులు సరైన అవగాహన పెంచుకుని, మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తాళ్లగురిజాల ఎస్సై నరేష్ అన్నారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ జాగృతి దివస్ కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై లింగన్న, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తుపాన్‌తో అన్నదాతల ఆందోళన



పోలంపల్లిలో ధాన్యం కుప్పలపై కవర్లు కప్పుతూ..



కన్నెపల్లిలో వరిధాన్యంపై కవర్లు కప్పిన రైతులు



భీమిని/చెన్నూర్‌రూరల్/భీమారం: తుపాన్ ఎఫెక్ట్‌తో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పత్తి, వరిధాన్యం చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కోసిన వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.